

తెలంగాణ జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు చేపట్టిన నిరసన నిరవధిక సమ్మె నేటికీ 16వ రోజుకు చేరుకుంది.

జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

WANTED

సమాజంలో ప్రజాధారణ పొందుతున్నజన సంఘర్షణ దిన పత్రికలో పని చేయుటకు మండల. జిల్లా స్థాయిలో రిపోర్టర్స్ కావలెను.అనుభవం కలవారికి ప్రాధాన్యత కలదు, కొత్తవారికి అవకాశం కలదు


నిజామాబాద్ | గురువారం 29 - 10 - 2026 | సంపుటి : 03 | సంచిక : 265 | పేజీలు : 8 | వెల రూ. 8.00/- | ఎడిటర్ : రాచమల్లు మాధవి

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor

వైసీపీ ఓటు బ్యాంక్ ఇంకా తగ్గాలి







రాష్ట్రం బాగుపడాలంటే అదే మార్గం: సీఎం చంద్రబాబు

- రాష్ట్రం బాగుపడాలంటే.. వైసీపీ ఓటు బ్యాంక్ ఇంకా తగ్గాలి.
- 45 వేల మంది నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యంగా పనిచేయాలని చంద్రబాబు పిలుపు
- రెబల్స్‌గా పోటీ చేస్తే సహించేది లేదు, అది కూటమి ధర్మానికి విరుద్ధం
- సీట్లు రాని వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ
- 'గొడ్డలి పార్టీ' కుట్రలను ప్రజలకు వివరించాలని శ్రేణులకు సూచన
- డబుల్ ఇంజిన్ సర్కారును ట్రిపుల్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ

రాష్ట్రంలో వైసీపీ ఓటు బ్యాంకు ఇప్పటికే గణనీయంగా తగ్గిపోయిందని, రాష్ట్రం బాగుపడాలంటే ఆ ఓటు బ్యాంకు మరింత తగ్గాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధన కోసమే ఎన్డీఏ కూటమి శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన 45 వేల మంది ముఖ్య నేతలు, కార్యకర్తలతో బుధవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ ఓటు బ్యాంకు పతనం రాష్ట్ర ప్రగతికి సూచికగా మారాలని ఆకాంక్షించారు. గొడ్డలి పార్టీ చతికిల పడిందని, ఆ పార్టీ అధినేత ఒక తీవ్రవాదిలా "హిట్ అండ్ రన్" తరహా రాజకీయాలు చేస్తున్నారని, బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని రాష్ట్రంపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఆయన ధ్యాసంతా ప్రజల సంక్షేమంపై కాకుండా, ఆస్తులు కూడబెట్టుకోవడంపైనే ఉందని విమర్శించారు. గొడ్డలి పార్టీ గతంలో చేసిన అరాచకాలు, అకృత్యాలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత

జైలు నుంచే జెడ్పీటీసీ ఎన్నికల బరిలో వైసీపీ నేత

హత్య కేసులో అరెస్టయిన వైసీపీ నేత జైలు నుంచే పోటీ

తిరుపతి జిల్లా పెళ్లకూరు జెడ్పీటీసీ అభ్యర్థిగా సత్యనారాయణ రెడ్డి

భర్త తరఫున ప్రచార బాధ్యతలు చేపట్టిన భార్య ప్రభావతమ్మ

ఓటు వేయాలంటూ జైలు నుంచి ఓటర్లకు లేఖ విడుదల

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ



తిరుపతి జిల్లాలో ఒక ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. హత్య కేసులో అరెస్టయి ప్రస్తుతం జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఓ వైసీపీ నేత, స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచారు.

తక్షణ సాయం కోరుతూ విజ్ఞప్తి

- అర్నబ్ తుపాను నష్టంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు లేఖ
- నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాలను పంపాలని విజ్ఞప్తి
- ప్రాథమిక అంచనాల ప్రకారం భారీగా పంట, ఆస్తి నష్టం
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు
- ముందస్తు చర్యల కారణంగా ప్రాణనష్టాన్ని నివారించినట్టు వెల్లడి

జాతీయం, జన సంఘర్షణ

ఆంధ్రప్రదేశ్‌పై అర్నబ్ తుపాను చూపిన ప్రభావం, రాష్ట్రంలో వాటిల్లిన నష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు బుధవారం లేఖ రాశారు. తుపాను కారణంగా రాష్ట్రంలో భారీ నష్టం జరిగిందని, నష్టాన్ని అంచనా



వేసేందుకు తక్షణమే కేంద్ర బృందాలను పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను సహాయక చర్యలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. తుపాను తీవ్రత, భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పంటలు, ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు



తుపాను ప్రభావం తగ్గే వరకు క్షేత్ర స్థాయి విధుల్లోనే ఉండాలి

అర్నబ్ తుపాను సహాయక చర్యలపై జిల్లాల కలెక్టర్లతో పవన్ కళ్యాణ్ సమీక్ష

సహాయ చర్యలు వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు

విద్యుత్, రహదారులను వెంటనే పునరుద్ధరించాలని సూచన

కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని నష్టంపై ప్రత్యేకంగా ఆరా తీసిన పవన్ కల్యాణ్

గంటకు 140 కి.మీ. వేగంతో గాలులు.. పలు జిల్లాల్లో భారీగా ఆస్తి, పంట నష్టం

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ

అర్నబ్ తీవ్ర తుపాను తీరం దాటిన నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం మొత్తం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకు అధికారులు క్షేత్ర స్థాయిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బాపట్ల నుంచి శ్రీకాకుళం వరకు తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం మధ్యాహ్నం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని ఆదేశించారు. ముఖ్యంగా తుపాను తీరం దాటిన డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది పరిసరాలు, కాకినాడ జిల్లా తీర ప్రాంతాలపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. తన నియోజకవర్గమైన పిఠాపురం పరిస్థితిపై కూడా ఆరా తీశారు. ఉప్పాడ తీరంలో దెబ్బతిన్న రహదారి, కూలిపోయిన ఇళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. "ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. సహాయక చర్యలను మరింత పకడ్బందీగా చేపట్టాలి. తుపాను ప్రభావం తగ్గాక పంట నష్టం అంచనాలను అత్యంత పారదర్శకంగా నమోదు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆర్నాబ్ తుపానుపై ప్రజలకు మాజీ సీఎం జగన్ హెచ్చరిక

ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సూచన

రైతులకు ఇన్పుట్ సబ్సిడీ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్

రంగంలోకి దిగి సేవ చేయాలని వైసీపీ శ్రేణులకు పిలుపు

తుపాను ధాటికి రద్దయిన 100కు పైగా రైళ్లు, పలు విమానాలు



ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ

ఆర్నాబ్ తుపాను ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు, ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రాణనష్టాన్ని నివారించడానికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని జగన్ సూచించారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఏర్పాటు చేసి, వారికి ఆహారం, తాగునీరు, మందులతో పాటు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో రైతులకు అండగా నిలవాలని, వారికి పెండింగ్‌లో ఉన్న ఇన్పుట్ సబ్సిడీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ శ్రేణులు తక్షణమే సహాయక, పునరావాస కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని జగన్ పిలుపునిచ్చారు. మరోవైపు, ఆర్నాబ్ తుపాను గంటకు 135 కిలోమీటర్ల వేగంతో కూడిన గాలులతో తీరం దాటింది. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తుపాను ప్రభావంతో 100కు పైగా రైళ్లు రద్దు కాగా, భోగాపురం విమానాశ్రయానికి చెందిన 28 సర్వీసులతో పాటు, గన్నవరం విమానాశ్రయం నుంచి నడవాల్సిన అన్ని విమానాలను రద్దు చేశారు.

అర్నబ్ తుపాను ఎఫెక్ట్...



ఆంధ్రప్రదేశ్: అర్నబ్ తుపాను ప్రభావంతో ఏపీలోని కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అరకు ఘాట్ రోడ్డులో రక్షణ గోడలు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 126 కిలోమీటర్లకు పైగా రహదారులు దెబ్బతిన్నట్లు సమాచారం. నేలకూలిన చెట్ల తొలగింపు, కల్వర్టుల మరమ్మతులు, రాకపోకల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి. రహదారుల మరమ్మతులకు రూ. 59.45 కోట్ల వరకు అవసరమవుతాయని అంచనా వేశారు. తుపాను బలహీనపడినప్పటికీ మరో 7 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌పై అర్నబ్ తుపాను ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. తుపాను కారణంగా కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. పలుచోట్ల రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చెట్లు నేలకూలడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు రాష్ట్రంలో రానున్న 7 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. అర్నబ్ తుపాను ప్రభావంతో తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, కోనసీమ, ఏలూరు, కృష్ణా, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని ప్రాంతాలకు రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉండగా.. రాయలసీమలోనూ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వీచినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. తుపాను క్రమంగా బలహీనపడుతున్నప్పటికీ వర్షాల ముప్పు వెంటనే తొలగిపోయే పరిస్థితి లేదని అధికారులు హెచ్చరిస్తున్నారు. సముద్రంలో అలలు ఉద్ధృతంగా ఉండే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు పరిసర ప్రాంతాల్లో తుపాను ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. భారీ వర్షాలతో చాపరాయి జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. జలవిహార్ వద్ద రక్షణ గోడ కూలిపోయింది. అరకు-విశాఖ ఘాట్ రోడ్డులోని బీసుపురం వద్ద రిటైనింగ్ వాల్ దెబ్బతినడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొండ ప్రాంతాల నుంచి వర్షపు నీరు రహదారులపైకి రావడంతో కొన్ని మార్గాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. దీంతో పర్యాటకుల భద్రత దృష్ట్యా అధికారులు కొన్ని ప్రాంతాలకు అనుమతులు నిలిపివేసినట్లు తెలుస్తోంది. విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లోనూ భారీ వర్షపాతం నమోదైంది. గరివిడి, చీపురుపల్లి, ఎస్.కోట, భీమిలి, మెంటాడ, యలమంచిలి వంటి ప్రాంతాల్లో భారీగా వర్షం కురిసింది. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు నీటమునిగే ప్రమాదం ఉండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వ్యవసాయ భూముల్లోకి నీరు చేరడంతో పంటలకు భారీ మొత్తంలో నష్టం వాటిల్లుతోందని అన్నదాతలు వాపోతున్నారు. తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రహదారులపై తీవ్ర ప్రభావం పడింది. 126 కిలోమీటర్లకు పైగా రహదారులు దెబ్బతిన్నాయని.. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 111.665 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతినగా.. తూర్పుగోదావరి జిల్లాలో 14.5 కిలోమీటర్ల మేర నష్టం జరిగినట్లు సమాచారం. భారీ గాలులకు రహదారులపై 1,058 చెట్లు నేలకూలడంతో 57 ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కూలిన చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరిస్తున్నారు. తుపాను కారణంగా దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులను పునరుద్ధరించేందుకు సుమారు రూ. 59.45 కోట్లు అవసరమవుతాయని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ తెలిపారు. ఇందులో అత్యవసర రాకపోకల పునరుద్ధరణకు రూ. 9.18 కోట్లు.. పూర్తిస్థాయి మరమ్మతులకు రూ. 50.27 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. వీలైనంత త్వరగా రవాణా వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. తుపాను బలహీనపడినా వర్షాలు, ఈదురుగాలుల ప్రభావం కొనసాగవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు పేర్కొంటున్నారు. అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని.. నీటితో నిండిన రహదారులు, ఉద్ధృతంగా ప్రవహించే వాగులు, కల్వర్టులను దాటేందుకు ప్రయత్నించకూడదని హితవు పలికారు. విద్యుత్ తీగలు తెగిపడిన ప్రాంతాలకు దూరంగా ఉండాలని.. అధికారుల సూచనలను పాటిస్తూ, వాతావరణ శాఖ తాజా హెచ్చరికలను గమనించాలని చెబుతున్నారు



వైసీపీ ఓటు బ్యాంక్ ఇంకా తగ్గాలి



కూటమి కార్యకర్తలపై ఉందని దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలను అడ్డుకోవడానికి ఏకంగా 62 పిటిషన్లు వేసి సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, న్యాయస్థానం కూడా వారి కుట్రలను తిరస్కరించిందని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు "సుపరిపాలన" అనే నినాదాన్ని విశ్వసించి ఎన్డీఏ కూటమికి చరిత్రాత్మక విజయాన్ని అందించారని చంద్రబాబు అన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కేవలం 28 నెలల కాలంలోనే తమ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నిర్వహించడం, పేదలకు ఇళ్ల పట్టాలు, రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించడం, గుంతలు లేని రోడ్ల నిర్మాణం వంటి పనులు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వం బటన్లు నొక్కడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధిపై పెట్టలేదని ఎద్దేవా చేశారు. క్యాలెండర్ ప్రకారం సంక్షేమ ఫలాలను అందిస్తుండటంతో ప్రజల్లో ప్రభుత్వం పట్ల పూర్తి సంతృప్తి ఉందని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఐక్యత అత్యంత కీలకమని చంద్రబాబు ఉద్ఘాటించారు. మూడు పార్టీలు ఉన్నప్పుడు కొన్ని చిన్న చిన్న సమస్యలు సహజమని, అయితే రాష్ట్ర ప్రయోజనాల కోసం వాటిని అధిగమించాలని సూచించారు. పార్టీ అధినేతలు చర్చించి ఖరారు చేసిన అభ్యర్థుల విజయానికే అందరూ కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. ఎవరైనా రెబల్స్‌గా, స్వతంత్రులుగా పోటీలో నిలవడం కూటమి ధర్మానికి పూర్తిగా విరుద్ధమని, అలాంటి చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. టికెట్లు ఆశించి భంగపడిన వారికి భవిష్యత్తులో నామినేటెడ్ పదవులు, ఇతర అవకాశాల ద్వారా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అర్నబ్ తుపాను రూపంలో రాష్ట్రం ఒక విపత్తును ఎదుర్కొంటోందని, ఈ పరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించినట్లు తెలిపారు. ఒకవైపు తుపాను సహాయక చర్యలను సమీక్షిస్తూనే, మరోవైపు పార్టీ వ్యవహారాలకు, ఎన్నికల వ్యూహాలకు సమయం కేటాయిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ బలంగా ఉందని, ఇప్పుడు స్థానిక సంస్థలను కూడా గెలుచుకుని "ట్రిపుల్ ఇంజిన్ సర్కార్" ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు.. ఇలా అన్నీ కైవసం చేసుకుని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్ల శాతాన్ని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. సమయం తక్కువగా ఉన్నందున అత్యంత చురుగ్గా పనిచేసి కూటమి అభ్యర్థుల గెలుపును ఖరారు చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

తుపాను ప్రభావం తగ్గే వరకు క్షేత్ర స్థాయి విధుల్లోనే ఉండాలి



చేయాలి. చెరువుల గట్లు, వాగులు, వంకల్లో వరద ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలి" అని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

గంటకు 140 కి.మీ. వేగంతో గాలుల బీభత్సం: ఈ సమీక్ష సందర్భంగా, అధికారులు తుపాను పరిస్థితిని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. యానాంకు దక్షిణంగా అర్ధరాత్రి 1:20 గంటలకు ప్రారంభమైన తీరం దాటే ప్రక్రియ ఉదయం వరకు కొనసాగిందని తెలిపారు. ఈ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచాయని, గరిష్ఠంగా గంటకు 140 కిలోమీటర్ల వేగాన్ని కూడా తాకాయని పేర్కొన్నారు. బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, అనకాపల్లి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ గాలుల విధ్వంసం అధికంగా ఉందని అధికారులు నివేదించారు. భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో అనేక ప్రాంతాల్లో రాకపోకలు, విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయాయని వివరించారు. గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, పోలవరం ఏజెన్సీ ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నట్లు తెలిపారు. ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 93 రహదారులు దెబ్బతినగా, 736 చెట్లు నేలకొరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. గాలుల తీవ్రత తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో రోడ్లపై కూలిన చెట్లను తొలగించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం వంటి పనులు తక్షణమే ప్రారంభించామని కలెక్టర్లు తెలిపారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాల్లో సురక్షితంగా ఉన్నారని, జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ల ద్వారా సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

తక్షణ సాయం కోరుతూ విజ్ఞప్తి

తీవ్రంగా దెబ్బతిన్నాయని సీఎం తన లేఖలో వివరించారు. ముఖ్యంగా కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, కృష్ణా జిల్లాల్లో తుపాను ప్రభావం అధికంగా ఉందని పేర్కొన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 70,900 హెక్టార్లలో వరి పంట నీట మునిగిందని, 10,450 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిందని తెలిపారు. తీర ప్రాంతాల్లో అనేక రహదారులు ధ్వంసం కాగా, సుమారు 180 ఇళ్లు దెబ్బతిన్నాయని, రహదారులపై 220కి పైగా చెట్లు కూలిపోయాయని వెల్లడించారు. దీనివల్ల పలుచోట్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగిందని, పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యల కారణంగా ఇప్పటివరకు ఎక్కడా ప్రాణనష్టం నమోదు కాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తుపాను ప్రభావిత 14 జిల్లాల్లో సహాయక చర్యల కోసం 16 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించినట్లు చెప్పారు. లోతట్టు ప్రాంతాల నుంచి 28 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాల్లోని పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. ప్రజలకు సహాయ చర్యలు అందించడం, విద్యుత్, తాగునీటి సరఫరాను పునరుద్ధరించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని తెలిపారు. అత్యవసర పరిస్థితులను పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్‌లు, రాష్ట్ర అత్యవసర ఆపరేషన్స్ కేంద్రం నిరంతరం పనిచేస్తున్నాయని వివరించారు. తుపాను నష్టంపై పూర్తిస్థాయిలో అంచనా వేసిన అనంతరం కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పిస్తామని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఇతర కేంద్ర సంస్థల సహకారం ఇలాగే కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలో జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అంచనా వేసేందుకు వీలైనంత త్వరగా కేంద్ర బృందాన్ని పంపాలని అమిత్ షాను ఆయన మరోసారి కోరారు.



జైలు నుంచే జెడ్పీటీసీ ఎన్నికల బరిలో వైసీపీ నేత

నెల్లూరు జిల్లా సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ కమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పెళ్లకూరు జెడ్పీటీసీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. సత్యనారాయణ రెడ్డి తన అనుచరుల ద్వారా జైలు నుంచే నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఆయనతో పాటు ఆయన భార్య ప్రభావతమ్మ కూడా వైసీపీ తరఫున నామినేషన్లు దాఖలు చేయగా, చివరి నిమిషంలో ఆమె తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో సత్యనారాయణ రెడ్డి పార్టీ అధికారిక అభ్యర్థిగా ఖరారయ్యారు. ప్రస్తుతం ఆయన తరఫున భార్య ప్రభావతమ్మే ఎన్నికల ప్రచార బాధ్యతలను నిర్వహిస్తున్నారు. గత నెల



తిరుపతి జిల్లాలో జరిగిన బాలయ్య అనే వ్యక్తి హత్య కేసులో సత్యనారాయణ రెడ్డి నిందితుడిగా ఉన్నారు. భూవివాదమే ఈ హత్యకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ కేసులో ఆయన నాయుడుపేట కోర్టులో లొంగిపోగా, అప్పటి నుంచి నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో, పోలీసుల అనుమతితో ఆయన జైలు నుంచే ఓటర్లకు ఒక బహిరంగ లేఖ విడుదల చేశారు. గత 40 ఏళ్లుగా తాను ప్రజాసేవలో ఉన్నానని, గతంలో సొసైటీ ప్రెసిడెంట్‌గా, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా, మండల అధ్యక్షుడిగా పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా తనను గెలిపించాలని, జైలులో ఉన్నప్పటికీ పెళ్లకూరు ప్రజల సంక్షేమం కోసమే తాను పోటీ చేస్తున్నానని ఆయన తన లేఖలో అభ్యర్థించారు.

కామారెడ్డి బాలసదనం నుంచి చిన్నారి దత్తత



మదనపల్లెకు చెందిన దంపతుల నిర్ణయం.

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 28/(జన సంఘర్షణ)కామారెడ్డి: కామారెడ్డి జిల్లాలోని బాలసదనం నుంచి మదనపల్లెకు చెందిన దంపతులు ఓ చిన్నారిని దత్తత తీసుకున్నారు. చిన్నారికి కుటుంబాన్ని అందించి, తమ జీవితంలో భాగస్వామిని చేసుకోవాలనే ఉద్దేశంతో దంపతులు ఈ నిర్ణయం తీసుకున్నారు. దత్తత ప్రక్రియకు సంబంధించిన నిబంధనలను అనుసరించి చిన్నారిని స్వీకరించినట్లు సమాచారం. కుటుంబ ఆదరణ, ప్రేమతో చిన్నారి భవిష్యత్తు సంతోషంగా సాగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

కోటగిరిలో ఆరుతడి పంటల సాగుకు సూచన



ఎల్ నినో ప్రభావం, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 28/(జన సంఘర్షణ)కోటగిరి: యాసంగి సీజన్‌లో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజు సూచించారు. కోటగిరి మండలంలోని ఎల్గొండ, రాంపూర్ గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో వర్షపాతం తగ్గే అవకాశం ఉండటంతో పాటు భూగర్భజల మట్టాలు పడిపోతున్న నేపథ్యంలో రైతులు నీటి వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వరి సాగుకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుందని, అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం..!!!, పంటల వైవిధ్యీకరణను పాటించడం ద్వారా నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమాల్లో!!!! ఆయా గ్రామాల సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), రైతులు పాల్గొన్నారు.

టీజీబి లక్ష్మాపూర్, దంతేపల్లి బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు ఖాతాదారులకు ప్రయోజనాల గురించి తెలపడం జరిగింది.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 : (28) మెదక్ జిల్లా రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో టీజీబి లక్ష్మాపూర్ బ్రాంచ్ మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు మన గ్రామానికి విచ్చేసి గ్రామ ప్రజలకు బ్యాంకు యొక్క ప్రయోజనాలు తెలియజేయడం జరిగినది. మహిళా గ్రూపులకు లోన్ సౌకర్యాలు ఈ కేవైసీ నామిని ,ఇన్సూరెన్స్ పాలసీలు ఎన్నో వివరించారు. దీన్ని దంతేపల్లి గ్రామపంచాయతీ ప్రజలు ఉపయోగించుకోవాలని అందరికీ తెలియజేయడం జరిగింది.

రైల్వే నిలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత!





మెరుపు ధర్నా చేస్తున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సహా కాంగ్రెస్ నేతల అరెస్ట్

హైదరాబాద్ /అక్టోబర్ 28/(జన సంఘర్షణ)

హైదరాబాద్: రైల్వే నిలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుపు ధర్నాకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, శ్రీ గణేష్‌తో పాటు పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం.

ఢిల్లీలో నిరసనలకు రైళ్లు కేటాయించాలని డిమాండ్ : నవంబర్ 1వ తేదీన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న నిరసన కార్యక్రమాలకు రైళ్లు కేటాయించకుండా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకులు ఈ ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో రైల్వే నిలయం వద్ద కాంగ్రెస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. రైల్వే నిలయం వద్ద చోటుచేసుకున్న ఈ పరిణామాలతో రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం

- **రేపు పోతంగల్ రైతు వేదికలో సమావేశం**
- **తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలపై అవగాహన కల్పించనున్న వ్యవసాయ శాఖ**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/, అక్టోబర్ 28/ (జన సంఘర్షణ): ఎల్ నినో ప్రభావంతో వ్యవసాయ రంగంలో ఎదురయ్యే పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించేందుకు పోతంగల్ మండలంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నెల 29వ తేదీ గురువారం ఉదయం 10:3 గంటలకు పోతంగల్ రైతు వేదికలో ఈ కార్యక్రమం



జరగనుంది. ఈ సందర్భంగా పోతంగల్ మండల వ్యవసాయ అధికారి (ఏఓ) రైతులకు పలు సూచనలు చేశారు!!!!. రైతు సోదరులందరూ ఈ అవగాహన కార్యక్రమానికి హాజరై ఎల్ నినో ప్రభావం, దాని వల్ల వ్యవసాయంపై పడే ప్రభావం గురించి తెలుసుకోవాలని కోరారు.

తక్కువ నీటితో లాభదాయకమైన పంటలు సాగు చేయాలి : రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని..!!! వ్యవసాయ అధికారి సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, తక్కువ నీటితో సాగు చేయగల లాభదాయకమైన ఆరుతడి పంటలను ఎంచుకోవాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవడం!!!! ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కావున మండలంలోని రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ నిపుణుల సూచనలు తెలుసుకోవాలని

తెలంగాణ జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు చేపట్టిన నిరసన నిరవధిక సమ్మె నేటికీ 16వ రోజుకు చేరుకుంది.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జన సంఘర్షణ) : తెలంగాణా జాతీయ ఆరోగ్య మిషన్ఉద్యోగులుచెపట్టిననిరవదికసమ్మేనేటికి 16 రోజులకు చేరుకుంది.మెదక్ జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం 11గంటలకు పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలనిర్వహించారుకొత్తబస్టాండ్ వద్ద మానవహారం చేశారు. ఎన్ఎహెచ్ఉద్యోగులను రెగ్యులైజ్డ్ చేయాలని , సమానపనికి సమానవేతనం చెల్లించాలనిడిమాడ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 427మందిఉద్యోగులు రాష్ట్రావ్యాప్తంగా17వేలమందిఉద్యోగులు78క్యాడర్ లలో పని చేస్తున్న ఎన్ ఎహెచ్ ఎం ఉద్యోగులు సమ్మే చేస్తున్నారు . ఇతర రాష్ట్రాల మాదిరిగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ సర్వీసులను క్రమబద్ధీకరించడం ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పిఆర్సి అమలు చేయాలని ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాల్సిన వరకు 100% గ్రాస్ శాలరీ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకుఅందించాలని 2022 నుంచి పెండింగ్లో ఉన్న ఆయుష్ ఐదుశాతం వార్షిక ఇంక్రిమెంట్ ఎన్నమిది శాతం లాయల్టీ బోనస్ విడుదల చేయాలని మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు వైద్య సదుపాయాలు కల్పించాలని విధినిర్వహణలో మరణించిన ఉద్యోగ కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా



ఇవ్వడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఈ సమ్మెలో డాక్టర్ ప్రియాంక డిపిఓ కోట డిడిఎం శ్రీలత సాయి అమృత్ రాజశేఖర్ నందకిషోర్,ఉదయ్ పృథ్వి సాయి తదితరులు పాల్గొన్నారు ఆ తర్వాత నిరోధిక సమ్మె 16వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ స్పందించి తమ సమస్యను పరిష్కరించాలన్నారు

కరువు మండలాల ప్రకటనలో మెదక్ జిల్లాకు తీవ్రఅన్యాయం.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు తీవ్రంగా విమర్శించారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లాలో కేవలం ఒకే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనం. జిల్లాలో కరువుతో అల్లాడుతున్న ఇతర మండలాలను కూడా వెంటనే కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి.కరువు మండలాల ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో కేవలం ఒకే ఒక మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడం జిల్లా పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్షకు నిదర్శనమని అన్నారు.మెదక్ జిల్లాలోని టేక్మాల్, చిలప్‌చెడ్, హత్నూర, శివ్వంపేట, రామాయంపేట, నిజాంపేట చిన్న శంకరం పేట చేగుంట మాసాయిపేట



తూప్రాన్ తదితర మండలాల్లో వర్షపాతం చాలా తక్కువగా నమోదైందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.అనేక ప్రాంతాల్లో వరి పొలాలు సైతం ఎండిపోయిన దృశ్యాలు కనిపించాయని, పంటలకు నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలోని పలు మండలాల్లో తాగునీటికి కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయానికి అవసరమైన నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఇంతటి దుర్భర పరిస్థితులు ఉన్నప్పటికీ, కేవలం ఒకే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడం ఎంతవరకు సమంజసమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కరువు మండలాల ఎంపికకు ఏ ప్రామాణికాలను, ఏ గణాంకాలను పరిగణనలోకి తీసుకున్నారో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజలకు వెల్లడించాలి.వర్షపాతం, పంటల నష్టం, సాగునీటి లభ్యత,తాగునీటి సమస్యలు వంటి అంశాలను ఏ విధంగా అంచనా వేశారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యేలు, ఈ సమస్యపై ఎందుకు స్పందించడం లేదని రాగి రాములు ప్రశ్నించారు. తమ నియోజకవర్గ పరిధిలోని మండలాలు కరువు పరిస్థితులతో అల్లాడుతుంటే, రైతులు నష్టపోతుంటే వారిని ఆదుకునేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా అని నిలదీశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, మెదక్ జిల్లాలో కరువు పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని, తీవ్రంగా నష్టపోయిన మండలాలను గుర్తించి వెంటనే కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేలా తగిన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.మెదక్ జిల్లాకు జరుగుతున్న అన్యాయాన్ని భారతీయ జనతా పార్టీ సహించదు. రైతుల ప్రయోజనాల కోసం,జిల్లా ప్రజలకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని రాగి రాములు స్పష్టం చేశారు

ఎల్‌నినో ముప్పు.. ఆరుతడి పంటలే దిక్కు

- వరికి బదులుగా జొన్న, పొద్దుతిరుగుడు, కుసుమ సాగు చేయాలి
- మాజీ ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు సూచన..



బాన్సువాడ, అక్టోబర్ 28 (జన సంఘర్షణ) : ఎల్‌నినో ప్రభావం, నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని రైతులు వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ఎంచుకోవాలని మాజీ ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు సూచించారు. బుధవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడ చావిడి వద్ద రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ : నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వరికి అధికంగా నీరు అవసరమయ్యే నేపథ్యంలో జొన్న, పొద్దుతిరుగుడు, కుసుమ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను అంచనా వేసుకొని వ్యవసాయ అధికారుల సలహాలతో పంటలు సాగు చేస్తే నష్టభయాన్ని తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ : రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ ఫైజుల్లా, ఏఈఓ కావ్యశ్రీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

అవినీతి అధికారుల జాతకాలు మా దగ్గరున్నాయి

- బుద్ధి మార్చుకోకపోతే ఉద్యమం తప్పదు
- ఏసీబీ'ని మండల స్థాయికి విస్తరించాలి
- లోక్ రక్షక్ పార్టీ వ్యవస్థాపకులు కొండా చరణ్ డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలం, అక్టోబర్28(జనసంఘర్షణ): చర్ల మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, లంచగొండితనం విచ్చలవిడిగా పెరిగిపోయాయని, తమ విధులను విస్మరించి ప్రజలను ఇబ్బందిపులకు గురిచేస్తున్న అధికారులకు తగిన గుణపాఠం చెబుతామని లోక్ రక్షక్ పార్టీ వ్యవస్థాపకులు కొండా చరణ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో లోక్ రక్షక్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ జహీరుద్దీన్ భాష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్య ప్రజల నుంచి కొందరు అధికారులు బహిరంగంగా లంచాలు గుంజుతున్నారని మండిపడ్డారు. ఏ అధికారి ఎవరి వద్ద ఎప్పుడు ఎంత లంచం తీసుకున్నారో, ప్రస్తుతం ఎవరిని ఎంత డిమాండ్ చేస్తున్నారో పూర్తి ఆధారాలతో కూడిన జాబితా మా దగ్గర సిద్ధంగా ఉందని కొండా చరణ్ వెల్లడించారు. లంచం తీసుకునే సమయంలో కిందిస్థాయి సిబ్బంది, ఈ మొత్తంలో సగం మా పైఅధికారులకే ఇవ్వాలని చెబుతూ ఉన్నతాధికారుల ప్రతిష్టకు ప్రజా సమూహంలో భంగం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. మండల స్థాయి ఉన్నతాధికారులు తమ కిందిస్థాయి సిబ్బంది తీరుపై ఇప్పటికైనా నిఘా పెట్టకపోతే, ఆ అవినీతి మరకలు వారికీ అంటుకోక తప్పదని స్పష్టం చేశారు. చర్ల ప్రాంతం అత్యంత సున్నితమైనదని, ఇక్కడ పనిచేసే అధికారులు నీతి, నిజాయితీ, సేవా దృక్పథంతో ప్రజలతో మసులుకోవాలని సూచించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రజలతో ఎలా నడుచుకోవాలో తెలియకపోతే పోలీసు అధికారులను అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అత్యున్నత అధికార స్థానంలో ఉంటారని, వారికి సేవ చేయడానికి వచ్చిన ఉద్యోగులు అవినీతికి పాల్పడితే లోక్ రక్షక్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజల పక్షాన నిలబడి దెబ్బలాడుతుందని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి ముఖ్యమైన డిమాండ్ చేశారు. గ్రామ, మండల స్థాయిలో రాజ్యమేలుతున్న అవినీతిని మూలాల నుంచి అరికట్టడానికి ప్రతి మండల కేంద్రంలోనూ తక్షణమే ఏసీబీ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు ఇప్పటికైనా తమ లంచగొండి వైఖరిని మానుకోకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లోక్ రక్షక్ పార్టీ నాయకులు చిట్టిమల్ల సుజాత, గుర్రాల విజయ్, వెంకట లక్ష్మి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం.

- రక్తదానం ప్రాణదానంతో సమానం.
- 108 మంది స్వచ్ఛంద రక్తదానం.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జన సంఘర్షణ) : రక్తదానం చేసిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ప్రభుత్వ ఆసుపత్రి సహకారంతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.ఈ శిబిరంలో ప్రజలు,పోలీసు అధికారులు, సిబ్బంది కలిపి మొత్తం 108 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారిని ఆదుకునేందుకు రక్తదాతలు ముందుకు రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. ఒకరు చేసే రక్తదానం అవసరంలో ఉన్నవారికి ప్రాణదానం చేయగలదని పేర్కొన్నారు. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగనాథ్, సీఐలు మహేష్, సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా చైర్మన్ తిరుమలేష్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన దాతలను ఎస్పీ అభినందించారు.

ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు

- టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గప్రసాద్.
- చర్ల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్లమండలం, అక్టోబర్ 28(జనసంఘర్షణ): తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి రెవిన్యూశాఖ మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళికృష్ణ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వంలో మంత్రి చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. "ప్రతి పేదవాడికి ఇల్లు" అనే లక్ష్యంతో రాష్ట్రంలో గృహ నిర్మాణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేపూడి భాస్కర్ రావు,మేడబత్తిన వాసు, పూజారి రమణయ్య, సాగర్, బీక్షపతి, గంగరాజు, నూపా కృష్ణ, సిరిపురపు శివ, వల్లి శ్రీకాంత్, మనోహర్, గుడపాటి రంజిత్, చర్ల మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ పూజారి సామ్రాజ్యం,కలివేరు సర్పంచ్ లక్షమన్, పెద్దిపల్లి సర్పంచ్ కృష్ణ, మహిళా కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్, ఎస్ భవాని, గిరిజ,రజని, అన్నపూర్ణ,సోనియా, సరిత, కాంగ్రెస్ అనుబంధం సంఘాలు కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాలుగొన్నారు.

మృతురాలి కుటుంబానికి కంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆర్థిక సహాయం అందజేత.

- అనారోగ్యంతో మృతి చెందిన ధ్యప లక్ష్మి కుటుంబానికి రూ.5 వేల సహాయం.
- ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు.



రామాయంపేట అక్టోబర్ (28) (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన ధ్యాపలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయాన్ని స్థానిక నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడుకంఠరెడ్డి.తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.లక్ష్మి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన తిరుపతిరెడ్డి, బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు. ఆయన సూచనల మేరకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5 వేల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీను, వగ్గు కృష్ణ, బక్కయ్యగారి రమణ, వగ్గ వంశీ సాగర్, ఏళ్లగారి రాజు, వగ్గ పవన్ సాగర్, రవి, క్రాంతి, జైపాల్, ప్రశాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా డి. నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం



రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా: నూతన చైర్మన్.

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/అక్టోబర్ 28 (జన సంఘర్షణ): బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా డి. నాగేశ్వరరావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన చైర్మన్‌కు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డి. నాగేశ్వరరావు మాట్లాడుతూ...!!!! రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన రైతులకు చేరేలా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీ పరిధిలోని రైతుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ బోధన్ మార్కెట్ కమిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మ శరత్ రె డ్డి, కాంగ్రెస్ నాయకులు అంకుదాము, గంగ శంకర్, పాషా మోహినుద్దీన్, పోతిరెడ్డి, ఆదినారాయణ, ఆర్డీఓ విజయకుమారి, ఎంఆర్డీఓ విఠల్, మున్సిపల్ కమిషనర్ యాదవ్ కృష్ణ, పట్టణ సీఐ వెంకట్ నారాయణ, ఇందూర్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్, వంశీ హైస్కూల్‌కు చెందిన విజయ్ కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా చెవుల వద్ద ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి.



ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అధికారులను, పార్టీ కార్యకర్తలకు సూచించారు.

రామాయంపేట అక్టోబర్ (28) (జన సంఘర్షణ) : బతుకమ్మ పండుగ రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని మల్లెచెరువు, మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోమెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గారి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ గారి ఆధ్వర్యంలో ప్రజలకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ఈరోజు పాండ చెరువు కట్ట వద్ద కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో సీసీ వర్క్ యొక్క పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మన్ పోచమ్మ నవనీత గణేష్, కౌన్సిలర్స్ దాకి శ్యామల స్వామి, శంకర్ గౌడ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మైనంపల్లి రోహిత్ రావు గారికి మున్సిపల్ పాలకవర్గానికి కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సత్తుపల్లి, అక్టోబర్ 28(జనసంఘర్షణ): రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలోని హరిహరాత్మజ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహనా కమల్ పాషా ఆధ్వర్యంలో, నిర్వహించిన ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ పాల్గొని, అయ్యప్ప స్వాములకు స్వయంగా భిక్షను అందజేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజలకు నిరంతరం సేవలందించాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు తదితరులు

నాగోల్‌లో అనంతుల రాంరెడ్డి కన్వెన్షన్ ప్రారంభోత్సవం



ముఖ్య అతిథిగా పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి.

ఎల్బీనగర్, /అక్టోబర్ 28:/(జన సంఘర్షణ) హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన అనంతుల రాంరెడ్డి కన్వెన్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పాల్గొని కన్వెన్షన్‌ను ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను అభినందిస్తూ.....!!! నూతనంగా నిర్మించిన కన్వెన్షన్ భవిష్యత్తులో ప్రజలకు వివిధ శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కన్వెన్షన్ ప్రారంభం స్థానిక ప్రాంతంలో శుభకార్యాల నిర్వహణకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు,!!! స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులకు నిర్వాహకులు స్వాగతం పలికి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

జనాభా గణనకు క్షేత్రస్థాయిలో పటిష్ఠ ప్రణాళిక.



గణన ప్రాంతాల గుర్తింపుపై అధికారులకు శిక్షణ.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జన సంఘర్షణ) : జనాభా గణన--2027 రెండవ దశ నిర్వహణకు సంబంధించి అక్టోబర్ 28, 29 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను గురువారం అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. జనగణన--2027లో భాగంగా జనాభా గణన దశ--2కు సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని మెదక్‌లోని xణూజ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, చార్జ్ అధికారులు మరియు అదనపు చార్జ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జనాభా గణన రెండవ దశలో గణన బ్లాకులు, ఉప గణన బ్లాకుల ఏర్పాటుపై జనాభా గణనకు సంబంధించిన విధివిధానాలు, చేపట్టాల్సిన చర్యలు, అధికారుల బాధ్యతలు మరియు గణాంకాల సేకరణ ప్రక్రియపై శిక్షణ అందించారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు హైదరాబాద్ నుంచి వచ్చిన జనగణన శాఖ అధికారినిలుమార్గపూడి ఉష, చించెట్టి మోనిక రెండు రోజులపాటు శిక్షణ అందిస్తున్నారు. అని వివరించారు.జనగణన ప్రక్రియను నిర్దేశిత నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థిని చదువుకు ఎన్నారై కోనేరు శశాంక్ ఆర్థిక చేయూత.

- **చిన్న కూతురు హాస్టల్ ఫీజుల కోసం రూ.10 వేల సాయం**
- **విద్య కొనసాగించేందుకు అండగా నిలిచిన కోనేరు ట్రస్ట్.**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/అక్టోబర్ 28: కష్టాల్లో ఉన్న పేద కుటుంబానికి అండగా నిలిచి, ఓ విద్యార్థిని ఉన్నత చదువులకు ఆటంకం కలగకుండా ఆర్థిక సహాయం అందించిన ఎన్నారై కోనేరు శశాంక్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఇందూరు జిల్లా పోతంగల్ మండలం హంగర్గ గ్రామానికి చెందిన నీరడి సుజాత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన, తన కోనేరు ట్రస్ట్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

ఇద్దరు కూతుళ్లే ఆమె ప్రపంచం: నీరడి సుజాత తన ఇద్దరు కూతుళ్ల భవిష్యత్తే తన జీవితంగా భావిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. భర్త అండ లేకుండా ఒంటరిగా జీవన పోరాటం సాగిస్తూ, పెద్ద కూతురికి వివాహం చేశారు. ప్రస్తుతం చిన్న కూతురిని ఉన్నత చదువులు చదివించి మంచి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. అయితే ఆర్థిక ఇబ్బందులు ఆమె ఆశలకు అడ్డంకిగా మారాయి. సొంత ఇల్లు కూడా లేక అద్దె ఇంట్లో నివసిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న సుజాతకు, చిన్న కూతురు చదువు కొనసాగించడం భారంగా మారింది.

చిన్నారి లేఖకు స్పందించిన ఎన్నారై: తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని, చదువుకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరిస్తూ సుజాత చిన్న కూతురు రాసిన లేఖ ఎన్నారై కోనేరు శశాంక్ దృష్టికి వెళ్లింది. ఆ లేఖకు స్పందించిన ఆయన, ఆలస్యం చేయకుండా తన కోనేరు ట్రస్ట్ ద్వారా హాస్టల్ ఫీజుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలవడమే కాకుండా, విద్యార్థిని చదువు కొనసాగించేందుకు భరోసా కల్పించారు.

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే లక్ష్యం: విదేశాల్లో ఉంటున్నప్పటికీ స్వగ్రామ ప్రాంత ప్రజల కష్టాలను తెలుసుకుంటూ తనవంతు సహాయం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇద్దరు కూతుళ్ల భవిష్యత్తు కోసం పోరాడుతున్న తల్లికి అండగా నిలవడం, ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరమయ్యే పరిస్థితిని నివారించేందుకు సహకరించడం ప్రశంసనీయమని అభిప్రాయపడుతున్నారు.

ఒక పేద విద్యార్థిని తన చదువును కొనసాగించాలనే: ఆశకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారిన సమయంలో, అన్నలా అండగా నిలిచి సహాయం అందించిన కోనేరు శశాంక్ సేవాభావాన్ని పలువురు కొనియాడుతున్నారు. ఇలాంటి కుటుంబాలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందిస్తే, పేద విద్యార్థుల ఉన్నత విద్యకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎన్నారై కోనేరు శశాంక్.. తరపున నాయకులు పేర్కొన్నారు: ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరి పటేల్. ప్రకాష్ పటేల్, శంకర్, శీను హరికృష్ణ, ఓమన్న పటేల్, తదితరులు పాల్గొన్నారు.

అర్నబ్ తుఫాను బాధిత మత్స్యకారులను తక్షణమే ఆదుకోవాలి!

- **దెబ్బతిన్న సుమారు 100 ఫిషింగ్ బోట్లకు నష్టపరిహారం చెల్లించాలి.**
- **మునిగిపోయిన 5 బోట్లకు 100 శాతం పరిహారం అందించాలి.**
- **వాసుపల్లి జానకిరామ్**
- **గతంలో బియ్యం పంపిణీలో జరిగిన అవకతవకలు పునరావృతం కాకూడదు, డి బీ టీ ద్వారా నేరుగా మత్స్యకారుల ఖాతాల్లో పరిహారం జమ చేయాలి.**

ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, అక్టోబర్ 28(జనసంఘర్షణ): విశాఖపట్నం,అర్నబ్ తుఫాను ప్రభావంతో ఉత్తరాంధ్రతో పాటు గోదావరి జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని, ముఖ్యంగా విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో మత్స్య పరిశ్రమ తీవ్రంగా దెబ్బతిన్నదని ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాను కారణంగా నష్టపోయిన మత్స్యకారులను తక్షణమే ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తుఫాను హెచ్చరికలతో మత్స్యకారులు తమ బోట్లను ముందుగానే ఫిషింగ్ హార్బర్‌కు చేర్చినప్పటికీ, పెనుగాలులు, సముద్రపు అలల ఉద్ధృతికి బోట్లు ఒకదానికొకటి ఢీకొని సుమారు 100 మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్లు దెబ్బతిన్నాయి. వీటిలో 5 బోట్లు హార్బర్‌లోనే నీట మునిగిపోయాయి. బోట్లలోకి చేరిన నీటిని బయటకు తోడేందుకు అవసరమైన మోటారు పంపులు, అత్యవసర రక్షణ సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల భారీ నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. పూర్తిగా మునిగిపోయిన ఏడు బోట్ల యజమానులకు 100 శాతం నష్టపరిహారం అందించాలి. పాక్షికంగా దెబ్బతిన్న బోట్లను అధికారులతో పరిశీలించి, వాస్తవ నష్టాన్ని అంచనా వేసి మరమ్మతుల కోసం తగిన పరిహారం మంజూరు చేయాలి. తుఫాను కారణంగా సుమారు పది రోజుల పాటు సముద్రంలో వేటకు వెళ్లలేక ఆదాయం కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు కూడా తక్షణ ఆర్థిక సహాయం అందించాలి. గతంలో జరిగిన అవకతవకలు పునరావృతం కాకూడదు, గత నెలలో తుఫాను సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల ఉచిత బియ్యం పంపిణీలో అనేక అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయని జానకిరామ్ తెలిపారు. అర్హులైన మత్స్యకార కుటుంబాలకు బియ్యం అందించకుండా, కొన్ని చోట్ల రూ.300 నుంచి రూ.400 వరకు నగదు ఇచ్చి బియ్యాన్ని ఇతర మార్గాల్లో మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సహాయం బాధితులకు పూర్తిగా చేరకపోవడం విచారకరమన్నారు.గతంలో జరిగిన ఈ అవకతవకలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత తుఫాను సహాయంలోనూ అదే పరిస్థితి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. బియ్యం పంపిణీ పేరుతో మధ్యవర్తులు, దళారులు లబ్ధి పొందే పరిస్థితికి స్వస్తి పలకాలని స్పష్టం చేశారు.ఈసారి మత్స్యకారులకు అందించే ఆర్థిక సహాయాన్ని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్, డి బీ టీ విధానంలో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి. బోట్ల నష్టపరిహారం, వేట నిలిచిపోయిన కాలానికి ఆర్థిక సహాయం వంటి అంశాల్లో పారదర్శకత పాటించాలి. నష్టపోయిన ప్రతి అర్హుడిని గుర్తించి, ఎలాంటి వివక్షకు, దళారుల జోక్యానికి తావులేకుండా పరిహారం అందించాలి.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి,సీఎం ఆర్ ఎఫ్, ద్వారా ప్రత్యేక పరిహారం మంజూరు చేయడంతో పాటు, వర్తించే విపత్తు సహాయ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా తీసుకోవాలని జానకిరామ్ కోరారు.ఫిషింగ్ హార్బర్‌లో ప్రత్యేక విపత్తు సహాయక కేంద్రం ఏర్పాటు చేయాలి.విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో బోట్ల భద్రత కోసం అత్యవసర నీటి తొలగింపు మోటార్లు, రక్షణ పరికరాలు, తుఫాను సమయంలో తక్షణమే స్పందించే ప్రత్యేక విపత్తు సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. అవసరమైనప్పుడు ఎన్ డి ఆర్ ఎఫ్ , రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, మెరైన్ పోలీస్, కోస్ట్ గార్డ్, మత్స్యశాఖల సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టే వ్యవస్థను రూపొందించాలి.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారుల సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, నష్టపోయిన బోట్లకు తక్షణ పరిహారం, ఆదాయం కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలి. గతంలో జరిగిన అవకతవకలు పునరావృతం కాకుండా డి బీ టీ విధానాన్ని అమలు చేసి, మత్స్యకారుల జీవనాధారాన్ని కాపాడాలని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో మత్స్య పరిశ్రమను ఆదుకోవాలని వాసుపల్లి జానకిరామ్ విజ్ఞప్తి చేశారు.వాసుపల్లి జానకిరామ్ జాతీయ అధ్యక్షుడు ఈస్ట్ కోస్ట్ మెకానైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా,వారు డిమాండ్ చేశారు.



ఘనంగా ఐఎఫ్‌డబ్ల్యూజే 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కటింగ్ చేసిన కూకట్పల్లి టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య.

హైదరాబాద్ సిటీ,కూకట్పల్లి ప్రతినిధి నాగుల అంజిబాబు, అక్టోబర్ 28, (జన సంఘర్షణ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం అంబేద్కర్ భవనంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఉదయం 10 గంటలకు కేక్ కట్ చేసి సీనియర్ జర్నలిస్టులకు సన్మానం చేసి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కూకట్పల్లి టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా కూకట్పల్లి అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ 1950 అక్టోబర్ 28న న్యూఢిల్లీలో స్థాపించబడిన ఈ సంస్థ స్వతంత్ర భారతదేశంలో మీడియా ఉద్యోగుల కోసం ఏర్పాటైన తొలి ట్రేడ్ యూనియన్‌గా గుర్తింపు పొందిందాని, దేశంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వేతన సవరణలు, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితుల కోసం నిరంతరం పోరాడుతుందని, ఐఎఫ్‌డబ్ల్యూజే ప్రస్తుతం దేశవ్యాప్తంగా 35 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 30 వేలకు పైగా ప్రాథమిక, అనుబంధ సభ్యులతో కొనసాగుతోంది. ఎలక్ట్రానిక్ మీడియా, వార్తా సంస్థలు, 17 భాషలకు చెందిన సుమారు 1,260 పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఈ సంస్థ ప్రాతినిధ్యం వహిస్తోంది. విదేశాల్లోని వివిధ ఖండాల్లో పనిచేస్తున్న భారతీయ జర్నలిస్టులు కూడా ఇందులో సభ్యులుగా ఉన్నారు. దేశంలోని నగరాలు, పట్టణాలు, పత్రికా కేంద్రాల్లో శాఖలను కలిగి ఉన్న ఈ సంస్థ జర్నలిస్టుల వృత్తిపరమైన అభివృద్ధికి కృషి చేస్తోందని, 1977లో జరిగిన సభ్యత్వ పరిశీలనలోనూ సంస్థ ప్రాతినిధ్య స్వరూపం పునరుద్ఘాటించబడింది. వేతన బోర్డులు, ప్రెస్ కౌన్సిల్, అక్రిడిటేషన్ కమిటీలు, మీడియా సంప్రదింపుల కమిటీల్లో సంస్థ ప్రతినిధులకు చోటు లభించింది. గత 75 ఏళ్లుగా సంస్థ సాగించిన ఉద్యమాల ఫలితంగా 1956లో జర్నలిస్టుల పని గంటలు, సేవా పరిస్థితులకు సంబంధించిన చట్టపరమైన చర్యలు ముందుకు సాగాయి. 1954, 1980లో ప్రెస్ కమిషన్ల ఏర్పాటు, 1959 నుంచి వేతనాల సవరణలు, చట్టబద్ధ ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు వంటి పరిణామాల్లోనూ సంస్థ కీలక పాత్ర పోషించిందని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్



-మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీద అశోక్, చైతన్య రెడ్డి, కార్యవర్గ సభ్యులు సుజాత, ఉజ్వల రెడ్డి, శివ, విష్ణుమూర్తి, పి. సురేష్, రాజ్ కుమార్ యాదవ్, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పాలకవర్గానికి శుభాకాంక్షలు

- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.
- పాలకవర్గ చైర్మన్‌గా డాక్టర్ సుదర్శన్ ప్రమాణ స్వీకారం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం, అక్టోబర్ 28(జనసంఘర్షణ): భద్రాచలం బ్రిడ్జి రోడ్డులోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో నిర్వహించిన ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం రామకృష్ణ , ఉపసర్పంచ్ రత్నం కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పాలకవర్గ చైర్మన్‌గా డాక్టర్ సుదర్శన్ తో పాటు పాలకవర్గ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ డాక్టర్ సుదర్శన్ కి, డైరెక్టర్లకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అదే రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న డాక్టర్ సుదర్శన్ కి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు

జన సంఘర్షణ 28-10-2026 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కాంగ్రెస్ నాయకులు అశ్వారావుపేట: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేటలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కాంగ్రెస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని కోరుకున్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను నిర్వహించారు.



ఘనంగా ఐఎఫ్‌డబ్ల్యూజే 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కటింగ్ చేసిన కూకట్పల్లి టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య.



హైదరాబాద్ సిటీ,కూకట్పల్లి ప్రతినిధి నాగుల అంజిబాబు, అక్టోబర్ 28, (జన సంఘర్షణ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం అంబేద్కర్ భవనంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఉదయం 10 గంటలకు కేక్ కట్ చేసి సీనియర్ జర్నలిస్టులకు సన్మానం చేసి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కూకట్పల్లి టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా కూకట్పల్లి అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ 1950 అక్టోబర్ 28న న్యూఢిల్లీలో స్థాపించబడిన ఈ సంస్థ స్వతంత్ర భారతదేశంలో మీడియా ఉద్యోగుల కోసం ఏర్పాటైన తొలి ట్రేడ్ యూనియన్‌గా గుర్తింపు పొందిందాని, దేశంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వేతన సవరణలు, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితుల కోసం నిరంతరం పోరాడుతుందని, ఐఎఫ్‌డబ్ల్యూజే ప్రస్తుతం దేశవ్యాప్తంగా 35 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 30 వేలకు పైగా ప్రాథమిక, అనుబంధ సభ్యులతో కొనసాగుతోంది. ఎలక్ట్రానిక్ మీడియా, వార్తా సంస్థలు, 17 భాషలకు చెందిన సుమారు 1,260 పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఈ సంస్థ ప్రాతినిధ్యం వహిస్తోంది. విదేశాల్లోని వివిధ ఖండాల్లో పనిచేస్తున్న భారతీయ జర్నలిస్టులు కూడా ఇందులో సభ్యులుగా ఉన్నారు. దేశంలోని నగరాలు, పట్టణాలు, పత్రికా కేంద్రాల్లో శాఖలను కలిగి ఉన్న ఈ సంస్థ జర్నలిస్టుల వృత్తిపరమైన అభివృద్ధికి కృషి చేస్తోందని, 1977లో జరిగిన సభ్యత్వ పరిశీలనలోనూ సంస్థ ప్రాతినిధ్య స్వరూపం పునరుద్ఘాటించబడింది. వేతన బోర్డులు, ప్రెస్ కౌన్సిల్, అక్రిడిటేషన్ కమిటీలు, మీడియా సంప్రదింపుల కమిటీల్లో సంస్థ ప్రతినిధులకు చోటు లభించింది. గత 75 ఏళ్లుగా సంస్థ సాగించిన ఉద్యమాల ఫలితంగా 1956లో జర్నలిస్టుల పని గంటలు, సేవా పరిస్థితులకు సంబంధించిన చట్టపరమైన చర్యలు ముందుకు సాగాయి. 1954, 1980లో ప్రెస్ కమిషన్ల ఏర్పాటు, 1959 నుంచి వేతనాల సవరణలు, చట్టబద్ధ ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు వంటి పరిణామాల్లోనూ సంస్థ కీలక పాత్ర పోషించిందని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీద అశోక్, చైతన్య రెడ్డి, కార్యవర్గ సభ్యులు సుజాత, ఉజ్వల రెడ్డి, శివ, విష్ణుమూర్తి, పి. సురేష్, రాజ్ కుమార్ యాదవ్, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

గాజులపాలెంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల సమరశంఖం.

జెడ్‌పీటీసీ అభ్యర్థి ఆవుల కోటి వీరరెడ్డి గడపగడప ప్రచారం.. ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యాలని పిలుపు

పుల్లలచెరువు జన సంఘర్షణ అక్టోబర్ - 28 : పుల్లలచెరువు మండల రాజకీయాల్లో ఎన్నికల వేడి మొదలైంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండలంలో తమ ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టాయి. గౌరవ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు, గాజులపాలెం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెడ్‌పీటీసీ అభ్యర్థి ఆవుల కోటి వీరరెడ్డి బుధవారం నాడు తొలిరోజు ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు.

ఆప్యాయ పలకరింపులు.. జోరుగా ప్రచారం : ప్రచారంలో భాగంగా కోటి వీరరెడ్డి గ్రామంలోని ప్రతి ఇంటా గడపగడపకూ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ విధానాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను సవినయంగా అభ్యర్థించారు.

ఉత్సాహంగా కదిలిన పార్టీ శ్రేణులు : కోటి వీరరెడ్డి ప్రచార కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. పార్టీ అభ్యర్థి విజయమే ఏకైక లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపైకి వచ్చి ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు.సమన్వయంతో ముందుకు సాగుతూ గాజులపాలెంలో వైఎస్సార్‌సీపీ జెండాను రెపరెపలాడించేలా కదం తొక్కారు.?ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు మండల, గ్రామ స్థాయి నాయకులు, అభిమానులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలికలతో అసభ్య ప్రవర్తన.. ఇద్దరు యువకుల అరెస్ట్



- కోటగల్లీలో షీ టీమ్ పోలీసుల మెరుపు చర్యలు
- మహిళలు, బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు: పోలీసుల హెచ్చరిక

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/అక్టోబర్ 28/(జన సంఘర్షణ) : నిజామాబాద్:!!!! నగరంలోని కోటగల్లీలో ఉన్న ప్రభుత్వ బాలికల కళాశాల వద్ద బాలికలతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఇద్దరు యువకులను షీ టీమ్ పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం వారిని నిజామాబాద్ టౌన్-2 పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరిస్తూ....!!!! మహిళలు, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వేధింపులకు పాల్పడటం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో బాలికలను ఇబ్బందులకు గురిచేసే వారిపై నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల భద్రతకు భంగం కలిగించే చర్యలను!!!! ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు. బాలికలు, మహిళలు వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల భద్రత, రక్షణ కోసం షీ టీమ్ పోలీసులు నిరంతరం పనిచేస్తారని పేర్కొన్నారు.

వైఎస్ఆర్సిపి విజయం ప్రజా సమస్యల అభివృద్ధి కోసం



కరుటూరి హరిబాబు జ్పిటీసి అభ్యర్థి.

తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, అక్టోబర్ 28(జనసంఘర్షణ): తూర్పు గోదావరి జిల్లా,సీతానగరం మండలం, కాటవరం గ్రామం నుండి జడ్పీటీసీ గా వైస్సార్సీపీ తరపున నామినేషన్ వేసిన కారుటూరి హరిబాబు మాట్లాడు తూ, త్రిబులు ఇంజన్ సర్కార్ కి ఒక ఇంజన్ కూడా పనిచేయడం లేదని,సీతానగరం మండల ప్రజలు గమనించాలని,సమస్యలుతీరాలంటే , అభివృద్ధి జరగాలి అంటే వై ఎస్ ఆర్ సి పి నిలబెట్టి న,మిత్ర పక్షాలు బలపర్చిన కరుటూరి హరిబాబు కు మీ అమూల్యమైన ఓటు వేసి విజయం చేకూర్చాలని, మండల ప్రజల సమస్యలు నెరవేర్చుటకు తనకు అవకాశం కల్పించాలని కోరారు. మండల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, కృషి చేస్తానని ఓటరు మహాసయులకు ప్రతి ఒక్కరికి పేరు పెరున అభ్యరదించారు.

మెదక్ పట్టణము నుండి శబరైమలై కి అయ్యప్ప స్వాముల పాదయాత్ర..



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (జన సంఘర్షణ) : మెదక్ పట్టణానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలై కి పాదయాత్రగా బయల్దేరి వెళ్ళారు.అయ్యప్ప స్వామి లకు పట్టణ ప్రజలుఘనంగా సన్మానం చేసి పాదయాత్ర విజయవంతం కావాలి కోరారు. మెదక్ పట్టణానికి చెందిన ఉప్పల శ్రీనివాస్, సంగమేశ్వర్, చందు, వర్షిత్, రమేష్, సాయి కృష్ణ, సురేష్, శివ, రాందీప్ అయ్యప్ప మాల ధరించగా, బుధవారం అయ్యప్ప ఆలయంలో ఇరుముడి కట్టుకొని పాదయాత్ర గా వెళ్ళారు. ఆలయం నుంచి మాయా గార్డెన్స్ వరకు కొనసాగిన స్వాముల పాదయాత్రకు ఆయా చోట్ల పలువురు వ్యాపారులు ఘన స్వాగతం పలికారు. అయ్యప్ప స్వాములు శబరిమలై వరకు 1,600 కి. మీల మేరా పాదయాత్ర చేయనున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, ఆలయ సేవకులు, గురు స్వామి వైద్య రాజు, ఆలయ కమిటీ బాధ్యులు గంగ లక్ష్మీపతి, వీర్ కుమార్, చక్రపాణి, పార్థినాత్, కొండ శ్రీను, రాజన్, చిన్న రాజు, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

ఒంగోలు నగరంలోని కార్పొరేషన్ ఎలక్షన్స్ లో భాగంగా 42,43,44 డివిజన్లలలో ఎన్నికల ప్రచారం.



ఒంగోలు జన సంఘర్షణ 2026 అక్టోబర్ 28 కార్యక్రమాలలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మరియు జనసేన నాయకులు షేక్ రియాజ్ . ఈ సందర్భంగా కూటమి పార్టీల మేయర్ అభ్యర్థి శ్రీ శిల్పా, కార్పొరేటర్ టీడీపీ అభ్యర్థిలు తెళ్లపల్లి ధనలక్ష్మి, షార్ట్ రాజేష్ మరియు పోపూరి అనూష కు మద్దతుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. అభ్యర్థుల అందరకూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అలాగే, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న ప్రయోజనాలను ఇంటింటికీ వెళ్లి వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి, స్థానిక అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను కోరారు.





పొత్తుల భాగంగా పొదిలి కూటమి జడ్పిటిసి అభ్యర్థిని గెలిపించుకుందాం

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి





మార్కాపురం జన సంఘర్షణ అక్టోబర్ 28 :- మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పొదిలి పట్టణములోని ప్రవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన కూటమి జడ్పిటిసి అభ్యర్థి ముద్దుల శ్రీనివాసరావు పరిచయ కార్యక్రమంలో కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మన కూటమి జడ్పిటిసి అభ్యర్థి శ్రీనివాసరావు ని ప్రతి ఒక్కరూ కష్టపడి గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బిజెపి నాయకుల ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు.ప్రతి ఒక్కరు సమన్వయం చేసుకొని జడ్పిటిసి అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం - అభివృద్ధికి బాటలు వేద్దాం



యర్రగొండపాలెం జన సంఘర్షణ అక్టోబర్ 28 : యర్రగొండపాలెం మండలంలో కూటమి అభ్యర్థులను పరిచయం చేస్తూ, వారికి మద్దతుగా నిలిచి విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు.ఈ సందర్భంగా దోర్నాల మండలం జెడ్పిటిసి ప్రాదేశిక అభ్యర్థిగా మరియు మార్కాపురం జిల్లా, జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందుల రామిరెడ్డి ని, యర్రగొండపాలెం మండల జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ జడ్పీటీసీ సభ్యులు మూడవత్ మంత్రునాయక్ సతీమణి శాంతా బాయి విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.తెలుగుదేశం పార్టీ జెడ్పిటిసి అభ్యర్థి శాంతా బాయి కి -- సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి.ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి అభ్యర్థులకు ప్రజల ఆశీస్సులు, మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కూటమి నాయకులు

కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకోం: చెవిరెడ్డి

సింగరాయకొండ జన సంఘర్షణ అక్టోబర్ 28 :- నామినేషన్ సమయంలో కూటమి నాయకుల అరాచకాలపై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు..నామినేషన్ల సమయంలో కూటమి నాయకులు.. వైసీపీ నాయకులపై, కార్యకర్తలపై దాడులకు తెగబడి నామినేషన్ కాగితలను చించివేసి కొత్త సంస్కృతిని పరిచయం చేశారనీ.. ఇదే సంస్కృతి తో ముందుకు పోవాలనుకునే కూటమి నాయకులకు ఇదే హెచ్చరిక.. మానాయకుడు చొక్కా మడత పెట్టేవరకు తెచ్చుకోవద్దని..మరో రెండు సంవత్సరాల్లో మళ్లీ అధికారంలోకి వస్తామని.. అప్పుడు నేడు వైసీపీ నాయకులపై దాడులకు తెగబడ్డ ప్రతి ఒక్కరూ గ్రామం వదిలి వెళ్ళవలసిందేనని..ఎవరిని వదిలేది లేదనీ..పోరాటాల పురిగడ్డ వైఎస్సార్ సీపీ.. పోరాటాలతో పైకొచ్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని..మనాయకులపై దాడి చేసిన ప్రతి కూటమి నాయకులను డిజిటల్ బుక్ లోనే కాదు మైండు లో ఉంచుకుంటాం ఎవరిని వదలం..ఊరి నుండి తరిమికొడతం అని చెవిరెడ్డి హెచ్చరించారు... సింగరాయకొండ లోని వైఎస్ఆర్సిపి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం లో భాగంగా సింగరాయకొండ లో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెవిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు..నగరాభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యం కూటమి పార్టీలు బలపరిచిన



తెలుగుదేశం పార్టీ ఒంగోలు మేయర్ అభ్యర్థి నల్లమల్లి శ్రీ శిల్పా గెలుపే లక్ష్యంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన వివరిస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఒంగోలు నగరంలో దీర్ఘకాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొంటున్నారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, రోజువారీ జీవితంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన చెబుతున్నారు.తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ, దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు ప్రారంభించినట్లు వివరిస్తున్నారు. నగరంలోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ఒంగోలును మరింత అభివృద్ధి చేయాలన్నది తమ లక్ష్యమని పేర్కొంటున్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించేలా చర్యలు గత ఐదేళ్లలో ప్రజలు భయాందోళనల మధ్య జీవించారని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం నగరంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొందని పేర్కొంటూ, ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు అనుకూల పరిస్థితులు కొనసాగాలని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

నగర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకం : ఒంగోలు నగరాన్ని గతంలో కంటే మెరుగ్గా అభివృద్ధి చేయడం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని దామచర్ల జనార్దన్ స్పష్టం చేస్తున్నారు. నగరంలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మేయర్ అభ్యర్థి నల్లమల్లి శ్రీ శిల్పా గెలుపు కోసం నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో నగర అభివృద్ధి అంశాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, నగర అభివృద్ధి కొనసాగాలంటే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పిలుపునిస్తున్నారు.తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సమస్యల పరిష్కారం, నగరంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాలు ఒంగోలు ఎన్నికల ప్రచారంలో ప్రధాన చర్చనీయాంశాలుగా నిలుస్తున్నాయి.

నగరాభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఒంగోలు జన సంఘర్షణ అక్టోబర్ 28 :- కూటమి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఒంగోలు మేయర్ అభ్యర్థి నల్లమల్లి శ్రీ శిల్పా గెలుపే లక్ష్యంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన వివరిస్తున్నారు.తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఒంగోలు నగరంలో దీర్ఘకాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొంటున్నారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, రోజువారీ జీవితంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన చెబుతున్నారు.తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ, దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు ప్రారంభించినట్లు వివరిస్తున్నారు. నగరంలోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ఒంగోలును మరింత అభివృద్ధి చేయాలన్నది తమ లక్ష్యమని పేర్కొంటున్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించేలా చర్యలు గత ఐదేళ్లలో ప్రజలు భయాందోళనల మధ్య జీవించారని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం నగరంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొందని పేర్కొంటూ, ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు అనుకూల పరిస్థితులు కొనసాగాలని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

నగర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకం : ఒంగోలు నగరాన్ని గతంలో కంటే




మెరుగ్గా అభివృద్ధి చేయడం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని దామచర్ల జనార్దన్ స్పష్టం చేస్తున్నారు. నగరంలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మేయర్ అభ్యర్థి నల్లమల్లి శ్రీ శిల్పా గెలుపు కోసం నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో నగర అభివృద్ధి అంశాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, నగర అభివృద్ధి కొనసాగాలంటే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పిలుపునిస్తున్నారు.తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సమస్యల పరిష్కారం, నగరంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాలు ఒంగోలు ఎన్నికల ప్రచారంలో ప్రధాన చర్చనీయాంశాలుగా నిలుస్తున్నాయి.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న క్విస్ విద్యార్థులు

- పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా
- రక్తదానం చేసిన 50 మంది విద్యార్థులు

ఒంగోలు జన సంఘర్షణ 2026 అక్టోబర్ 28 : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఒంగోలు పోలీసుశాఖ, క్విస్ ఎన్ సీసీ సంయుక్త ఆధ్వర్యంలో పోలీస్ కన్వెన్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు దాదాపు 50 మంది పాల్గొని రక్తదానం చేశారు.





కార్యక్రమానికి అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యుగంధర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రక్తదానం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. రక్తదానం ప్రాధాన్యతను తెలుసుకుని స్వచ్ఛంధంగా ముందుకు వచ్చిన విద్యార్థులను క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి అభినందించారు. కళాశాలలో ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు యాజమాన్యం విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, మొదటి ఏడాది హెచ్ వోడీ డాక్టర్ జీఎస్ ఆర్ అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పీవోలు, వాలంటీర్లు, వైద్య సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం జడ్పీ పీఠం.. కందుల రామిరెడ్డికే ఖరారు..!

- కూటమి అభ్యర్థిగా కందుల రామిరెడ్డి
- పార్టీ కష్టాన్ని గుర్తించిన అధిష్టానం,అర్హుడికి దక్కిన పట్టం



మార్కాపురం జన సంఘర్షణ అక్టోబర్ 28 :- కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా జడ్పీ చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందా అని జిల్లా వ్యాప్తంగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. అన్ని లెక్కలు, అన్ని సమీకరణాలు దాటుకొని చివరకు తెరపైకి వచ్చిన ఒకే ఒక బలమైన పేరు కందుల రామిరెడ్డి. ఆయన పేరే కూటమి అభ్యర్థిగా ఖరారు అయింది. ఈ విషయాన్ని వారం ముందే పెన్ పవర్ తెలిపింది.

పార్టీ కోసం చేసిన త్యాగానికి గుర్తింపు.. : ఈ నిర్ణయం వెనుక ఒక పెద్ద కథే ఉంది. పదవులు వస్తాయా, రావా అని చూడకుండా, పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా పార్టీ జెండాను భుజాన వేసుకొని నిస్వార్థంగా పనిచేసిన నాయకుడు కందుల రామిరెడ్డి. కష్టకాలంలో పార్టీని వీడకుండా, కార్యకర్తలకు అండగా నిలబడిన ఆయన కృషిని అధిష్టానం గుర్తించింది. అందుకే ఎన్నో అయిష్టాలను, ఒత్తిళ్లను పక్కనపెట్టి అర్హుడికి పట్టం కట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

వివాదరహితుడు .. అందరికీ ఆమోదయోగ్యుడు : కందుల రామిరెడ్డి బలం ఏంటంటే ఆయనకు శత్రువులు తక్కువ. జిల్లాలోని సీనియర్ నాయకుల నుంచి యువ నాయకుల వరకు అందరితోనూ ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయి. కేవలం జిల్లా స్థాయిలోనే కాదు, రాష్ట్రస్థాయిలోని పలువురు ముఖ్య నాయకులతో కూడా ఆయనకు ఉన్న పరిచయాలు, సంబంధాలు ఈ పదవికి అదనపు బలం. ఏ వర్గాన్ని నొప్పించని, అందరినీ కలుపుకొని పోయే నాయకుడు కావడంతో అధిష్టానానికి కూడా ఇది సేఫ్ ఛాయిస్ గా మారింది.

కార్యకర్తల్లో హర్షం.. సంబరాలకు సిద్ధం.. : కందుల రామిరెడ్డి పేరు బయటకు రాగానే జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తమ కష్టాన్ని గుర్తించే నాయకుడికి పదవి వస్తుందంటే కార్యకర్తలకు అంతకంటే కావాల్సింది ఏముంది? జిల్లా కేంద్రంలో ఇప్పటికే సంబరాలకు సిద్ధమవుతున్నారు.

జిల్లా అభివృద్ధికి కొత్త ఆశ.. : మార్కాపురం జిల్లా కొత్తగా ఏర్పడింది. ఈ తరుణంలో జిల్లాకు ఒక అనుభవజ్ఞుడు, అందరితో సమన్వయంతో వెళ్లే నాయకుడు అవసరం. కందుల రామిరెడ్డి లాంటి వ్యక్తి జడ్పీ చైర్మన్ గా ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. అధికారిక ప్రకటన మరికొద్ది గంటల్లో వెలువడనుండగా కందుల అభిమానులు మాత్రం ఇప్పటికే పండగ చేసుకుంటున్నారు.



ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు





- పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదానం మరియు మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు
- సమాజ శ్రేయస్సు కొరకు మనమంతా రక్తదానం చేయుటలో ముందుండాలి.

ఒంగోలు జన సంఘర్షణ 2026 అక్టోబర్ 28 : పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ .వి.హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ యన్.యుగంధర్ బాబు తో పాటు ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు కలసి ఒంగోలు పోలీస్ కల్యాణ మండపంలో పోలీస్ సిబ్బందికి మెడికల్ క్యాంపు మరియు రక్తదాన శిబిరమును ప్రారంభించారు. పోలీసు సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ యన్.యుగంధర్ బాబు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, రక్షణ, శాంతియుత వాతావరణానికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, రోడ్డు ప్రమాదాలు, కాన్పులు, ప్రాణాంతకరమైన వ్యాధులు మరియు ఇతర ప్రాణాపాయస్థితిలో సరైన సమయానికి రక్తం లభించక చాలా మంది మరణిస్తున్నారని, అందువల్ల అత్యవసర సమయాల్లో మనం రక్తదానం చేస్తే ప్రాణ దానం చేసినట్లేనని, కావున సమాజ శ్రేయస్సు కొరకు మనమంతా రక్తదానం చేయుటలో ముందుండాలన్నారు. రక్తదానం చేసిన ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలకు ఫ్రూట్ జ్యూస్ మరియు బిస్కెట్లను అందజేసారు. సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలను అడిషనల్ ఎస్పీ అభినందించి, సర్టిఫికేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది విద్యార్థులు మరియు ప్రజలు సుమారు 130 మంది రక్త దానం చేశారు. పోలీసు విధులు కష్టతరమైనవని, ప్రజా భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితులు ఉంటాయన్నారు. సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స పొందాలని సూచించారు. అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ట్రాఫిక్ సీఐ హాజరత్తయ్య, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ శ్రీనివాసరావు, పిటిసి డాక్టర్ సుధా,బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ సందీప్



అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు



పట్టణ సమగ్ర అభివృద్ధికి కూటమి అభ్యర్థులకు మద్దతు కోరిన ఎంపీ మాగుంట , ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

గిద్దలూరు జన సంఘర్షణ అక్టోబర్ 28 :- పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా గిద్దలూరులో ఉమ్మడి జిల్లా ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి , ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు.బీజేపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి జె.వి. నారాయణ తో పాటు 2వ వార్డు టీడీపీ అభ్యర్థి పాలుగుల్ల శ్రీదేవి , 3వ వార్డు జెనసేన అభ్యర్థి ఉల్లపు బాల చెన్నయ్య, 27 వ వార్డు టీడీపీ అభ్యర్థి అబ్బు పద్మావతి, 28వ వార్డు జనసేన అభ్యర్థి యల్లా పద్మావతి లకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కమలం, సైకిల్, గాజు గ్లాసు గుర్తులపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. గౌ " ఎమ్మెల్యే మాట్లాడుతూ పరాయి ప్రాంతం నుంచి వ్యాపార నిమిత్తం వచ్చిన వారిని నమ్మవద్దు అని, గత ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి కూడా చేయలేదు అని నేడు మన ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం, దాదాపు పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేయడం జరిగింది గిద్దలూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి , ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు



వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం



జన సంఘర్షణ దోర్నాల పట్టణంలోని 1వ ఎంపీటీసీ పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారంతో ఓటర్లను కలిశారు. ఎంపీటీసీ అభ్యర్థి కాశీ సుబ్బారావు, జెడ్పీటీసీ అభ్యర్థి చిట్యాల వెంకట రమణారెడ్డి తమకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. దోర్నాల మండల పార్టీ అధ్యక్షుడు గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రచారం సాగింది....!!

గిద్దలూరులో ముమ్మరంగా సాగుతున్న కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం



గిద్దలూరు జన సంఘర్షణ అక్టోబర్ 28 :- మార్కాపురం జిల్లా గిద్దలూరు వార్డులలో అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో రాజ్యసభ సభ్యులు ఆర్ . కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి డా.జెవి నారాయణ ని గెలిపించాలి అని ప్రచారంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణ రావు, టౌన్ ప్రెసిడెంట్ అప్పిశెట్టి ఉదయ్ శంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, చరణ్, చంద్ర మోహన్, నాగేశ్వరరావు మరియు బీజేపీ,టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రచారణీ జయప్రదం చేయడం జరిగింది.అభ్యర్థి కూటమి నాయకులతో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, మహిళల ఆశీస్సులు తీసుకున్నారు.వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చిన తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సమస్యను వీలైనంత త్వరగా తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పుల్లలచెరువులో జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం

నాలుగు రోజుల పాటు ఓటర్లను కలవనున్న అభ్యర్థులు.. ఆసక్తికరంగా మారిన త్రిముఖ పోటీ

పుల్లలచెరువు జన సంఘర్షణ అక్టోబర్ -28 పుల్లలచెరువు మండలంలో జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం బుధవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఎన్నికల బరిలో జనసేన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, సీపీఐ అభ్యర్థులు నిలవడంతో పోటీపై స్థానికంగా ఆసక్తి నెలకొంది. నాలుగు రోజుల పాటు సాగే ప్రచారంలో భాగంగా అభ్యర్థులు గ్రామాల్లోని ఓటర్లను నేరుగా కలిసి తమకు మద్దతు తెలిపి గెలిపించాలని కోరనున్నారు.జడ్పీటీసీ అభ్యర్థులుగా జనసేన పార్టీ నుంచి కొటారి అచ్చయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆవుల కోటివీరారెడ్డి, సీపీఐ నుంచి గోపవరపు గురునాథం ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ ముగ్గురు అభ్యర్థులు తమ తమ పార్టీల తరఫున ప్రచారాన్ని ముమ్మరం చేసి ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు సిద్ధమవుతున్నారు.మండలంలో ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలు, ఆయా పార్టీల విధానాలు ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. అభ్యర్థులు ఓటర్లను కలిసి తమ ప్రాధాన్యతలను వివరించనున్నారు.నాలుగు రోజుల పాటు జరిగే ప్రచారంలో గ్రామాల వారీగా ఎలాంటి స్పందన లభిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.కూటమి మిత్రపక్షమైన జనసేన అభ్యర్థి, వైసీపీ అభ్యర్థి, ప్రజా సమస్యలపై పోరాటమే తమ ప్రధాన లక్ష్యమని చెబుతున్న సీపీఐ అభ్యర్థి మధ్య పోటీ నేపథ్యంలో ఓటర్ల తీర్పుపై ఉత్కంఠ నెలకొంది. ప్రచారం ముగిసిన అనంతరం పోలింగ్ జరగనుండగా, ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతే స్పష్టం కానుంది.

ఆంధ్ర ప్రజాశక్తి పార్టీ అతి త్వరలో ప్రకటన

వ్యవస్థాపక అధ్యక్షులు అంతిరెడ్డి అరవింద్ రెడ్డి ..!





శ్రీశైలం మండలం జన సంఘర్షణ అక్టోబర్:28: భారతదేశ రాజ్యాంగాన్ని అనుసరించి, దేశ ధర్మం కోసం దేశ ప్రజల కోసం అణగారిన వర్గాల కోసం, కులాలకి,మతాలకి ప్రాంతాలకు అతీతంగా, ప్రాంతీయ భేదం లేకుండా.. ప్రజల అంగీకారంతో అతి త్వరలో ప్రజాశక్తి పార్టీని ప్రారంభిస్తున్నట్లు పార్టీ సభ్యులు ప్రజలు సమక్షంలో బహిరంగంగా పేరు ప్రకటించడం జరుగుతుందని, అంతిరెడ్డి అరవింద్ రెడ్డి పత్రికా ముఖంగా తెలిపారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co